# చౌరస్తాలో..శిలాప్రతిమ

చౌరస్తాలో
ఆ శిలావిగ్రహమెవరిది?
ఆ( ఎవరిదైతే మనకేం?
మంచికి గుర్తింపుగా పెట్టారో
కక్షగట్టి శిక్షగా నిలిపారో తెలియదు
జయంతులు వర్ధంతులూ జరుగుతూనే వున్నాయి
అనుచరగణం పూలుజల్లి
మిఠాయిలు పంచి స్వామిభక్తిని చాటుకుంటూనే వున్నారు
ఎండకు ఎండుతూ
వానకు తడుస్తూ
కళాకాంతి కోల్పోయి జీర్ణావస్థకి చేరుకుంది
క్రిందుగా చెక్కిన పేరు మసక బారుతోంది
ఏం చేశాడో..ఎందుకు శిలాప్రతిమలా నిలిచాడో
ముందు తరాలకి మాత్రం ప్రశ్నార్ధకమే!
అయినా
దారడిగే వాళ్ళకి
గుర్తుగా చెప్పడానికి తప్ప
మరో ఉపయోగం వుందంటారా?

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**
**ప్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**
**సికింద్రాబాద్**
**500 094**
**సెల్: 9393981918**